తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

28 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 191పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా
- నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్

హైదరాబాద్, (తరంగాలు)

ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే -మిగతా 3 లో



## మన్మోహన్ సింగ్ కు ప్రముఖుల నివాళి

ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం





న్యూఢిల్లీ, (తరంగాలు)

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళు లర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు -మిగతా 3 లో





## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్,

కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం -మిగతా 3 లో

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్, (తరంగాలు

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో -మిగతా 3 లో

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం



- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కేసీఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కేటీఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

హైదరాబాద్, (తరంగాలు)

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత -మిగతా 3 లో



## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

-పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ,

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, -మిగతా 3 లో



## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

హైదరాబాద్(తరంగాలు)

నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు -మిగతా 3 లో

## మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు




- సమాచారహక్కు చట్టం...ఉపాధి హామి
- విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

న్యూఢిల్లీ, (తరంగాలు)

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు

-మిగతా 3 లో

## కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు



హైదరాబాద్,
ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి



లాహోర్,
ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత**



హైదరాబాద్,
సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు.

## బొక్కల గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం




-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అవకాశం ఇస్తే ప్రజా సేవకు సిద్ధం
-యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట,27డిసెంబర్,తరంగాలు
బొక్కల గూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీకి తాను సిద్ధంగా ఉన్నానని యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు.శుక్రవారం మండలంలోని బొక్కల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాకాంతం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అభిమానిగా సంవత్సరాల తరబడి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని,ప్రజా సేవ చేస్తున్నానని తెలిపారు.అయితే బొక్కల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అవకాశం కల్పిస్తే ప్రజా ప్రతినిధిగా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.తనకు గాడ్ ఫాదర్ కేఆర్ నాగరాజు ఒక్కరు మాత్రమేనని,తనకు ఎవరూ గాడ్ ఫాదర్ లు లేరని అన్నారు.తాను మొదటి నుంచి కేఆర్ నాగరాజు ను నమ్ముకున్నానని వేరే పార్టీ నుండి వచ్చిన వాళ్లకి గాడ్ ఫాదర్ లు చాలామంది ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కులమత,భేదాలు లేకుండా గ్రామ అంతర్గత అభివృద్ధిని మెరుగుపరిచేందుకు,గ్రామంలోని దేవాలయాల నిర్మాణాలను బొడ్రాయి ప్రతిష్టాపన చేసి ప్రధాన సమస్య అయిన కోతుల సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.గ్రామస్తులు సైతం కుటుంబ సభ్యునిగా తనను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కుల్ల యాకాంతం కోరారు.

## మన్మోహన్‌తో విడదీయరాని బంధం

-ఇరుదేశాల బంధం బలోపేతం
-అగ్రరాజ్యం అమెరికా నివాళి



వాషింగ్టన్,
ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీతజీని ఃూతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

తరంగాలు Tharangalu Daily News Paper

# మన్మోహన్ సింగ్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి తరువాయి)

ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక



లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి తరువాయి)

ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరపున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి తరువాయి)

సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరపున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

(మొదటి తరువాయి)

2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటి తరువాయి)

హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

(మొదటి తరువాయి)

అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷–లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ్గ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర్గ ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి తరువాయి)

మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷–రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళ్లు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన కూన శ్రీశైలం గౌడ్ ... ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 1982 నుండి 1985 వరకు ఆర్ బి ఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు. పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారన్నారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ ఆయన హయాంలో జరిగిందన్నారు.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌడ శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు..

# కెజిబివిలకు ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు విరమించుకోవాలి

**– సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిఆర్టీల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి:టిఎస్ యుటిఎఫ్**



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 27(తరంగాలు) :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల శాఖ సమ్మె చేస్తున్న కెజిబివి ఉపాధ్యాయుల స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు విరమించు కోవాలని, గత పద్దెనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగుల మస్యలు పరిష్కరించి సమ్మె విరమింప జేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో అత్యధికంగా శ్రమ దోపిడీకి గురౌతున్నది ఈ ఉద్యోగులేనని, చేస్తున్న పనికి సమానమైన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వారు పనిచేస్తున్న పోస్టు యొక్క మూల వేతనం ఇవ్వాలని మాత్రమే వారు కోరుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మొదటి పీఆర్సీ సిఫారసు మేరకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరుతున్నారు. న్యాయమైన సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు. ఆ క్రమంలోనే ఉద్యోగులు స్వచ్ఛందంగా నిరవధిక సమ్మెకు దిగారు. కెజిబివి, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలకు విద్యాబోధన కుంటుపడింది. శుక్రవారం నుండి సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్ ఆత్మకూరు(ఎం) మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరూర్ ఎల్లయ్య , దొడ్డి రవి , ఉపాధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య , యాదమ్మ, కోశాధికారి గడ్డమీది శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి.



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాదాకరమని ఈ సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో తన కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రి ఉన్న పది సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డు అలాగే ఉపాధి హామీ పథకం మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ ముఖ్యపాత్ర పోషించారని అలాగే ఆర్బిఐ గవర్నర్ గా పనిచేసిన సమయంలో ఆయన చేసిన సంస్కరణల భారత దశం ఎంతో ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టం అలాగే అమెరికాతో అనువు ఒప్పందం విద్య హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఇలాంటి మంచి మంచి పనులు మన్మోహన్ సింగ్ హయాంలో పునరుద్ధరించబడ్డా యని అన్నారు. ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం మన దేశానికే తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దేవేందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# జీ స్టోర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**రామాయంపేట డిసెంబర్ 27 తరంగాలు**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శుక్రవారం రోజు సిద్దిపేట చౌరస్తా కామారెడ్డి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన జీ స్టోర్ సూపర్ మార్కెట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన సూపర్ మార్కెట్ లో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీ స్టోర్ సూపర్ మార్కెట్ యజమాన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైక్రో పడగ!

**-పల్లెల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ దందా షురూ**
**-డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ అడ్డగోలుగా వసూళ్లు**
**- గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో జోరుగా దందా**
**-మితిమీరుతున్న సిబ్బంది ఆగడాలు**
**-అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైనం పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం**

**సూర్యాపేటజిల్లాబ్యూరో(తరంగాలు)**

జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మాఫియా ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి. నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకొని అడ్డగోలు దోపిడీకి ఎగబడు తున్నారు. అడిగిన వెంటనే రుణాలు ఇస్తూ ఆపై డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ బలవంతపు వసూళ్లకు దిగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ మాఫియా దందాను సాగిస్తుంది. ఏదైనా ఒక నెల వాయిదా చెల్లించకపోతే వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అధికంగా వసూలు చేస్తున్నారు. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ రకాల మైక్రో ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు అప్పులు ఇస్తూ వడ్డీలపై వడ్డీలు వేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

# మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు




**కుత్బుల్లాపూర్ తరంగాలు**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధాని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్,129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు27(తరంగాలు) :**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతాపం తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన. కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని, భారత మాజీ ప్రధాని, మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం. కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని బీర్ల ఐలయ్య అన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**,ఆర్మూర్,డిసెంబర్ 27 తరంగాలు**

ఆర్మూర్ మండలం మిర్దాపల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తా పడి కార్మికుడు లక్ష్మయ్య మృతి చెందాడు.ఇస్సపల్లి గ్రామం నుంచి మిర్దాపల్లికి ట్రాక్టర్ లో ఇటుకలను ఎక్కించుకొని ట్రాక్టర్ డ్రైవర్ సుదర్శన్ నిర్లక్ష్యంగా నడుపుతూ వెళు ్ఒడగా ట్రాక్టర్ మలుపు తీసుకునే క్రమంలో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో కార్మికుడు లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటనా స్థలాన్ని ఆర్మూర్ ఎస్సై మహేష్ పరిశీలించి, మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## చిత్రంతో ఘన నివాళి అర్పించిన రామకోటి రామరాజు

ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది.



**సిద్దిపేట జిల్లా(తరంగాలు)**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమణి అయన చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాప, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది. తనదైన ప్రతభ, జ్ఞానంతో భారత దేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహానీయుడన్నాడు. తెలంగాణ ప్రజల ఎన్నో దశబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహనే అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ చిత్రాన్ని చిత్రించి ప్రార్థిస్తున్నామ్మన్నారు.

## సర్పంచ్ ల యొక్క పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి



**కేసముద్రం, డిసెంబర్ 27, (తరంగాలు)**

మాజీ సర్పంచులకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరుతూ సర్పంచ్ ల రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు కేసముద్రం మండలంలో ని గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచులు వినతిపత్రం సమర్పించడం జరిగిందని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఎనమల ప్రభాకర్ అన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తక్షణమే సర్పంచుల బిల్లులు చెల్లించాలని,సర్పంచులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విడాలన్నారు.గ్రామాల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా సర్పంచులు తమ సొంత డబ్బులను తెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని,పల్లె ప్రగతిలో భాగంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన సర్పంచులకు నేటి వరకు బిల్లులు చెల్లించకుండా పాలకులు నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.పెండింగ్ బిల్లుల ఫలితంగా అప్పుల పాలైన సర్పంచులు అనేకమంది రాష్ట్రంలో ఆత్మహత్యలు పాల్పడ్డారని,రేపు మాపు అంటూ సర్పంచ్ల బిల్లులు విడుదల చేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ మంత్రులు మాటలతో కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో గ్రామాలలో ప్రస్తుతం అభివృద్ధి కుంటుపడిపోయిందని తక్షణమే సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన అనంతరం మాత్రమే కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలం మాజీ సర్పంచులు.హుస్సేన్ నాయక్,రాజు,శ్రీవాణి రవీందర్ రెడ్డి, సరిత, రమేష్, పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు(తరంగాలు) :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ స్వర్గస్తులు కావడంతో ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యం పోసిన మహనీయుడు స్వర్గస్తులు కావడం దేశానికి తీరని లోటు అన్నారు.వారి సేవలు ఎప్పటికి మరిచిపోలేం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, నాయకులు కట్టేకొల హన్మంత్ గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాగం లక్ష్మారెడ్డి,జన్నాయికోడె నగేష్,పోతగాని మల్లేశం గౌడ్, నోముల వెంకటరెడ్డి, పంజాల నర్సయ్య గౌడ్, ఏద్దు వెంకన్న, పైళ్ల దామోదర్ రెడ్డి,ఎలాగందుల మహేష్,తవిటి రాములు,రంగ స్వామి, పాశం అనంతరెడ్డి, ఎలాగందుల శ్రీను, మోలుగు ఉపేందర్, నాగం మధు, హోర్నాదం, మురళి, నగేష్, వెంకటేష్ గౌడ్,మల్లేశం, శేఖర్, యాదగిరి, శేఖర్, రాజు, పరుశరాములు, గణేష్, విద్య సాగర్,శ్రీకాంత్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రవీందర్ రెడ్డిని పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**ఆలేరు ఆర్సీ,డిసెంబర్ 27(తరంగాలు)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు,జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి మాతృమూర్తి నోముల యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం రోజు జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ నేత, టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మాజీ సర్పంచ్ నోముల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఖానాపూర్ లో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**ఖానాపూర్, 27డిసెంబర్,తరంగాలు**

ఏఐసీసీ సభ్యులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం దివంగత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి,ప్రపంచం మెచ్చిన ఆర్థిక వేత్త,దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్ మరణం బాధాకారమని అన్నారు.ఆయన మృతి పట్ల ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్,యూత్ నాయకులు బండారి వెంకన్న,చాట్ల నాగరాజు, ఎస్కే పాషా,ఎస్కే అక్రం జిలాని, జానీ,లింగన్న, కుమార్,సర్దార్,బండి శ్యామ్ ,పాషా, తరుణ్, వినయ్, రాజేందర్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా అయ్యప్ప నగర సంకీర్తన..





-వైభవంగా అయ్యప్ప పంబారట్టు

-కేసముద్రం చెరువులో అయ్యప్ప స్వామికి జలక్రీడ

**కేసముద్రం, డిసెంబర్ 27, (తరంగాలు)**

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప నామస్మరణతో కేసముద్రం మార్మోగింది.కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులు భక్తులతో సందడిగా మారింది.మండల పూజ ముగింపు ఉత్సవాలలో భాగంగా దేవాలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిలా పదినిమిట్టాంబడి నుండి తీసుకువచ్చి ఊరేగింపు రథంపై ప్రతిష్టించారు.ఈ మేరకు పంబారట్టు జల క్రీడ కేసముద్రం చెరువులో కన్నుల పండుగగా జరిగింది.జల క్రీడలో భాగంగా అయ్యప్ప



స్వామికి పసుపుతో కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబనదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో కేసముద్రం శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయ ప్రధాన ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములతో అభిషేకాలు (జలక్రీడ ఉత్సవాలు) వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు భక్తులు గర్భగుడి నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన రథం పై స్వామిని ప్రతిష్టించి రథాన్ని నడిపి ఊరేగింపు ప్రారంభించారు.మహిళలు కోలాటం ,మాలాదారులు నృత్యాలతో అయ్యప్ప స్వామి గుడి నుండి కేసముద్రం విలేజ్ చెరువు వద్దకు నగర సంకీర్తన జరిగింది.ఈ మేరకు కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో అన్నదాన సేవ సొసైటీ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి పొలేపల్లి యాకుబ్ రెడ్డి,కోశాధికారి బోగోజు నాగేశ్వరా చారి,సీనియర్ గురు స్వాములు,గురు స్వాములు,అయ్యప్ప మాలదారులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో సాయి తేజ కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఖమ్మం జిల్లాకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడు నూకారపు సాయి తేజ..అమెరికాలోని చికాగో నగరంలో గత నెల 30వ తేదీన దుండగులు జరిపిన కాల్పుల్లో అకాల మృతి చెందగా.. ఈ విషయం కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా తెలుసుకొని.. సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించడంలో విశేష కృషి చేసిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి స్వయంగా శుక్రవారం ఖమ్మం రాపర్తి నగర్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నప్పటికీ.. కొప్పుల చంద్రశేఖర్ ద్వారా వారి కుటుంబ సభ్యులను గతం లో ఫోన్ లో పరామర్శించి.. ధైర్యం చెప్పి.. ఇండియన్ ఎంబసీ, అమెరికా ఎంబసీ, తానా విభాగాల ద్వారా.. గతంలో పర్యవేక్షించి.. నూకారపు సాయి తేజ మృతదేహాన్ని ఇక్కడికి రప్పించిన విషయం విధితమే. అండగా ఉంటా పార్లమెంట్ సమావేశాల అనంతరం జిల్లాకు వచ్చిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రెడ్డి.. కాంగ్రెస్



జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం రాత్రి..నగరంలోని నూకారపు సాయి తేజ నివాసానికి వెళ్లి తల్లిదండ్రులు నూకారపు కోటేశ్వరరావు,వాణిలను ఓదార్చారు.భవిష్యత్తులోనూ తన నుంచి అన్ని రకాల సహకారం ఉంటుందని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా.. సాయి తేజ కుటుంబ సభ్యులందరూ ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

**-రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్,ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్,బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని,ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే



ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని,సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని,ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య,హౌజింగ్ పిడి బి.శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత భావితరాలకు స్ఫూర్తిదాయకం

**-ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**-కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంస్కరణల సారధికి ఘన నివాళి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
విజ్ఞానం,వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి అన్నారు.కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్,తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు.రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా,ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని,దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.
కీలక చట్టాలకు ఆధ్యులు 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు



ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు.విద్యాహక్కు చట్టం,భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్,సంతోష్ కుమార్,మంకెన వాసు,స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి,దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ

**– అధ్యక్షులు మద్దెల రాజేశం ...**

**తరంగాలు దుబ్బాక,మిరుదొడ్డి డిసెంబర్ 27**
మిరుదొడ్డి మండలం బస్టాండ్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం ప్రకటించి వారి చిత్రపటానికి నివాళు



లర్పించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా పనిచేసి దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల గ్రామ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఎఎంసీ కుమార్, బాలకృష్ణ, మల్కాపురం నర్సింలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద కుటుంబానికి అండగా

**-గీడా. శ్రీనివాస్**



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన మావురం సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి సభ్యులను పరామర్శించి 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. వారితోపాటు తాజ్పూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మారపు బాలరాజు, మాజీ వార్డు సభ్యులు గంజి సందీప్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే షరీఫ్, రాంపల్లి అనిల్ ,సతీష్, కొండల్,తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాటి శేఖర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు, గుడిపాటి శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్,వేతనాలు చెల్లించాలి

**-సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు**



**కేసముద్రం, డిసెంబర్ 27, (తరంగాలు)**
శుక్రవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు భానోత్ మంగీలాల్, ప్రధాన కార్యదర్శులు గంధసిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జల్లె జయరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు నీటి సరఫరా, పారిశుద్ధ్య, వీధిలైట్లు ,డంపింగ్ యార్డ్ నిర్వహణ హరితహారం, పల్లె ప్రకృతి వనాలు వాటిలలో నిర్విరామంగా తమ విధులను నిర్వహిస్తున్నారని కానీ వారికి జీతాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే వారి డిమాండ్లను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిర్రు కనక లక్ష్మి, మడుపు కృష్ణమూర్తి, చెంచు కొమురయ్య , టేకుల శ్రీను, శ్రావణ్, సంతోష్, గుగులోతు బాల్య, దుర్గల వెంకన్న, పందుల యాకయ్య, భాను వీరన్న, తోడేటి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ శుభ కార్యంలో పాల్గొన్న పలువురు

**జఫర్గడ్ డిసెంబర్ 27(తరంగాలు)**
మండలం లోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన పులిగిల్ల మమత-నరేష్ దంపతుల కూతుళ్ల నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి



రాజు,జఫర్గడ్ పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, మారపల్లి ప్రభాకర్, గాదెపాక అయోధ్య,బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్, చిలువేరు శివయ్య, కాటం రాజిరెడ్డి . వారితో పాటు నాయకులు గద్ద కొమురయ్య, చిలువేరు మల్లయ్య, పట్టపూరి విజయ్ గౌడ్, కూరపాటి విజయ్, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప ఆర్థిక వేత్త ను కోల్పోయింది

-మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

భారత దేశ మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత ప్రముఖులైన నేతల్లో ఒకరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని పేర్కొంటూ గురువారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.2004 నుంచి 2014 వరకు రెండు పదవీ కాలాల్లో భారత ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలోనూ ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయని తెలిపారు.అలాంటి మహనీయున్ని దేశం ఈరోజు కోల్పోయిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

-మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులర్పించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట,డిసెంబర్ 27,తరంగాలు:**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఏఐసీసీ సభ్యులు,నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గురువారం రాత్రి మాజీ ప్రధాని,ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్ మరణించటం చాలా బాధాకరమని అన్నారు.ఆయన దేశానికి చేసిన సంస్కరణలు దేశ అభి వృద్ధికి తోడ్పడ్డాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసుధన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, మార్కెట్ డైరెక్టర్ కుమారస్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ,కుండే కుమారస్వామి,చేవ్వ వెంకన్న, హంస భద్రయ్య, సమ్మెలు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు .

-ఎమ్మెల్యే లు ,వినోద్ ,వివేక్ వెంకటస్వామి.



**తరంగాలు/న్యూ ఢిల్లీ/**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, డా.జి . వివేక్ వెంకటస్వామి విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో మన్మోహన్ సింగ్ పార్థీవ దేహానికి నివాళులార్పించారు. అయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2004 నుంచి 2014 వ్రాకు భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించి, ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థాయిని మెరుగుపరిచిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ 14 వ ప్రధాన మంత్రిగా పరిపాలన సాగించి, దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు అలంకరించి, ఎన్నో పురస్కారాలు అందుకున్న మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మరణించారు.పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.మన్మోహన్ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి, రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రధానిగా, 1990 వ దశకంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ ఇన్ని ఆర్థిక సంస్కరణలు చేశారన్నారు. 100 రోజులు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి పథకాలతో పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ప్రధాని పదవి కంటే ముందు దేశ ఆర్థిక మంత్రిగా, ప్రణాళికా సంఘం చైర్మన్ గా, ఆర్బీఐ గవర్నర్గా విశిష్ట సేవలు అందించారన్నారు. సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లతో పాటు పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారన్నారు. మన్మోహన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని,అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవారికి సహాయపడాలని కొత్వాల అన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం,వై.వెంకటేశ్వర్లు, కాల్వ భాస్కర్ రావు, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కందుకూరి రాము,ఎస్ కె.చాంద్ పాషా,మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను,హెచ్.మధు,గంధం నర్సింహారావు,జాలే కరుణాకర్ రెడ్డి, పులి సత్యనారాయణ,ఉండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, భాషాబోయిన అశోక్, ఎస్ కె.బాషా, మస్నా శ్రీనివాస్, బండి నాగరాజు, గుగులోత్ బాలు, భూక్యా రాములు, జర్పుల లింగ్యా నాయక్, కటుకూరి శేఖర్, ఎస్ కె.అజారుద్దీన్,దేవా,గంగపురి శేఖర్, జక్కుల రాము, నగేష్, మరి వెంకన్న, అజిత్, భగ్య, బి.మధు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణ

-మొదటి బహుమతి సామరాజు
ద్వితీయ బహుమతి కోలా టీం



**సూర్యాపేట జిల్లా బ్యూరో, తరంగాలు**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందపురం లో అంబేద్కర్ లయన్స్, మహాత్మ జ్యోతిరావు పూలే సంఘాల ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు రెండు రోజులపాటు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ బ్యాట్మెంటన్ పోటీల్లో పది టీములు , 22 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గురు, శుక్రవారాలు నిర్వహించినటువంటి బ్యాడ్మింటన్ పోటీల్లో సెమీఫైనల్ లో కోల నాగేశ్వరరావు పాలడుగు రాజు, అండ్ టీం తో పాటు బండి భాస్కర్, గొట్టేముక్కుల శ్రీనివాస్ ల టీం పోటీపడ్డాయి. సెమీఫైనల్ లో భాస్కర్ టీం పై కోల టీం సంచలన విజయం సాధించింది. అనంతరం ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఫైనల్ లో కోలా అండ్ సామరాజు టీంలు తలపడ్డాయి. సుమారు 30 నిమిషాల పాటు సాగిన ఫైనల్ మ్యాచ్ లో కోలా అండ్ సామరాజు టీమ్లు హోరాహోరీగా తలపడగా మొత్తం 21 పాయింట్లు గాను కోలా టీంకు 18 పాయింట్లు, సామరాజు టీంకు 21 పాయింట్లు సాధించారు. కాగా ఈ మ్యాచ్లో మూడు పాయిండ్లతో సామరాజు టీం సంచలన విజయం సాధించింది. మొదటి బహుమతి సామరాజు, ద్వితీయ బహుమతి కోల నాగేశ్వరరావు టీం లు గెలుపొందాయి. మొదటి, ద్వితీయ స్థానం సాధించిన కోలా నాగేశ్వరరావు,సామ రాజు టీమ్లను క్రీడల కమిటీ చైర్మన్ భాస్కర్ అభినందించారు. విజేతలకు అనంతరం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిలకపత్తిని ధనుంజయ్ కౌన్సిలర్ సౌజన్య, డిజే , పాలడుగు ధనుంజయ, నిర్వాహకులు కమిటీ చైర్మన్ బండి భాస్కర్, అంపైర్ బాల బోయిన వినోద్ కుమార్, గొర్రె వీరబాబు, జెట్టి ప్రసాద్, విష్ణు, గొట్టిముక్కల శ్రీనివాస్, ఆసోదు శ్రీనివాస్, పాలడుగు శ్రావణ్, పత్తిపాటి ప్రసాదు, ఇటీమల మధు, తెల్ల మల్ల మధు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



**తొర్రూర్ డిసెంబర్ 27 తరంగాలు**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లో లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు తో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది ఇదేవిధంగా కార్మికులు కర్షకులు ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని మునుముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజాసామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో తోరూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి వల్లపు సాయిలు వెంకన్న మల్లయ్య శ్రీను దసురు రాములు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**చెన్నారావుపేట,డిసెంబర్ 27, తరంగాలు**

వరంగల్ ఓసిటి చింతల్ గ్రౌండ్ లో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కళ్లెపు హరిప్రియ, సిద్ధూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 28,29,30,31 తేదీలలో మెదక్ లో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు హరిప్రియ, సిద్ధూ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం







## -యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వర్దన్నపేటలో క్రొవ్వొత్తుల ర్యాలీ

**వర్ధన్నపేట ప్రతినిధి, 27డిసెంబర్, తరంగాలు**

ప్రధానమంత్రి గా,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గానే కాకుండా ఆర్థికవేత్తగా దేశానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయం,దేశానికి మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ లు అన్నారు.శుక్రవారం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు వర్దన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి నివాళులర్పించి,చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సంస్థరణలకు పెద్ద పీట వేయటంతో పాటు దేశంలో పలు రంగాల్లో కీలకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు.దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో మన్మోహన్ సింగ్ ఒకరని కొనియాడారు.దేశం గొప్ప దార్శనికుడ్ని కోల్పోయిందని చెప్పారు.బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి విశేషమైన కృషి చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందారన్నారు.మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన ఎనలేని సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించటం తోపాటు,శోకతప్తులైన మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని ఆ భగవంతుడ్ని వేడుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ,సిలువేరు శ్రీధర్,పులి శ్రీనివాస్ గౌడ్ , నాంపల్లి యాదగిరి,ప్రశాంత్,రాకేష్,విలాసారపు వెంకట్,బాలకృష్ణ,సమ్మయ్య,అన్వర్,పాక సుజాత, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు సడలించి తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## -ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఖాసిం డిమాండ్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :కొణిజర్ల**

నిబంధనలను సడలించి తడిసిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విక్రయించేందుకు కలాల్లో ఆర పోసిన ధాన్యం రెండు రోజుల క్రితం కురిసిన తుఫాన్ వర్షానికి తడిసిపోయింది.సింగరాయపాలెం సిద్ధిక్ నగర్ గుబ్బగుర్తి గ్రామాలలో బుధవారం పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పెట్టుబడి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఖాసిం మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నిబంధనల పేరుతో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేయడం వల్ల రైతులకు యువర్ నష్టం వాటిల్లిందన్నారు.రైతు ప్రభుత్వం రైతులను



ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.నిబంధనలతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యం మొత్తాన్ని కింటా ?3000 కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండించినప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం విచారకరమన్నారు. కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వలన ధాన్యం తడిసిపోయింది అన్నారు. రైతులు పండించిన పంట ఆరబోసుకునేందుకు గ్రామాల్లో కనీసం వసతి సౌకర్యాలు లేవన్నారు. లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని చెప్పే ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా కనీసం 100 బస్తాలు కొనుగోలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. జిల్లా ఉన్నతాధికార స్పందించి వెంటనే కొనుగోళ్లలో వేగం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అలవాల శ్రీను. కంకణాల రామ నరసయ్య. కొత్తపల్లి సత్యనారాయణ. కంకణాల లక్ష్మి కంకణాల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

## -కృత్రిమ గర్భధారణతో ఆడ దూడలు జన్మిస్తాయి



**వర్దన్నపేట ప్రతినిధి ,27డిసెంబర్,తరంగాలు**

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరానికి ముఖ్య అతిధిగా వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ధమ్మన్నపేట పశువైద్య అధికారి డాక్టర్ మాలోతు రాజేందర్ నాయక్ పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో 56 పశువులు రాగా 18 ఎదకురాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.ఈ కార్యక్రమంలో వర్దన్నపేట గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు,మల్లెపాక సంపత్,సుదగోని గోపాల్,గుజ్జరి రాజు,మైదం రజిత,పాడి రైతులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పరపల్లిలో పుష్పాభిషేకం,దివ్య పడిపూజ



**చెన్నారావుపేట,డిసెంబర్ 27, తరంగాలు:**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోనేడు (శనివారం)సాయంత్రం 6 గంటలకు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ శ్రీమన్ సి వెంకటేష్ శర్మ చేతులు మీదుగా అయ్యప్ప స్వామి పుష్పాభిషేకం,దివ్య పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున పుష్పాభిషేకం,దివ్య పడిపూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు,స్వాములు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారిపై డివైడరును ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

-రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్




**వర్ధన్నపేట ప్రతినిధి ,27డిసెంబర్,తరంగాలు**
వర్ధన్నపేట మున్సిపాలిటీ జాతీయ రహదారిపై మధ్యలో నిర్మించిన డివైడరును ధ్వంసం చేసిన వ్యక్తిని గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్ చేశారు.డివైడరును ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండా జాతీయ రహదారిపై నిర్మించిన డివైడరును అక్రమంగా తొలగించినప్పటికీ సంబంధిత స్థానిక అధికారులు చూసిచూడనట్టుగా వ్యవహరించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు.జాతీయ రహదారి మధ్యలో నిర్మించిన డివైడరును ప్రైవేటు వ్యక్తి ఎందుకు తొలగించవలసిన అవసరం వచ్చిందో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఎంతోమంది నిరుపేదలకు సమయం ఇవ్వకుండా క్షణంలో పేదల ఇండ్లను కూల్చివేసిన అధికారులు డివైడరును రాత్రికి రాత్రే ప్రభుత్వ అనుమతులు లేకుండా తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా డివైడరును తొలగించిన వ్యక్తితో అధికారులు కుమ్మక్కైనట్లు అనుమానాలకు తావిస్తుందని అన్నారు.ఇప్పటికైనా జాతీయ రహదారిపై మధ్యలో నిర్మించిన డివైడరును తొలగించిన వ్యక్తిని గుర్తించి చట్టం ప్రకారం చర్యలు తీసుకొని యధావిధిగా జాతీయ రహదారి మధ్యలో డివైడరును తక్షణమే నిర్మించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈవిషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ కు రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన మహానేత మన్మోహన్ సింగ్

-కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్



**వర్ధన్నపేట ప్రతినిధి ,27డిసెంబర్,తరంగాలు**
కుదేలైన భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మంత్రిగా గాడిలో పెట్టి గట్టెక్కించిన గొప్ప ఆర్థికవేత్త అని,ప్రధానిగా దేశాన్ని సమర్ధవంతంగా పరిపాలించి ప్రగతి పథంలో పరుగులు తీయించిన మహానేత మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ అన్నారు.దివంగత నేత భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి మౌనం వహించి సంతాపం తెలిపారు.అనంతరం మైస సురేష్ మాట్లాడుతూ మన్మోహన్ మరణంతో దేశం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, మంచాల రామకృష్ణ,జిల్లా నాయకులు ఎండీ అఫ్సర్,పోశాల వెంకన్న గౌడ్,పట్టణ నాయకులు పెద్దూరి ప్రభాకర్,సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండీ అన్వర్, పులి శ్రీను,బెజ్జం పాపారావు,జన్ను బిక్షపతి, దుబ్బాక శివ,పాక సుజాత,షబ్బీర్,ఆరెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం గొప్ప నాయకున్ని కోల్పోయింది

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.....



**తరంగాలు/సంగెం**
ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎల్లప్పుడు గుర్తుంచుకుంటుందని, దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మడత కేశవులు మండల సమన్వయ కమిటీ మెంబర్ ఆగపాటి రాజు,కందగట్ల నరహరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ రమేష్, చింతలపల్లి మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, విలాసాగరం వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి,మండల సీనియర్ నాయకులు ,పులి సాంబయ్య యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ,సంగెం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోపతి రవికుమార్, అంజన్ రావు అనుమాస ప్రకాష్ మునుకుంట్ల శ్రీనివాస్ పోలబోయిన శ్రీనివాస్ మేట్టుపల్లి బాబు పేర్ల రాజు, మైనార్టీ నాయకులు ఎండి షకిల్, ఎండి రియాజ్, నల్ల తీగల రవి కుంటుపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్, జున్ను రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

-ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
-మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు
-జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్



**వర్ధన్నపేట ప్రతినిధి ,27డిసెంబర్,తరంగాలు**
భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా పేరున్న గొప్ప ఆర్థికవేత్త భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని,ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు.మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ గా ఆర్థిక శాఖ మంత్రిగా ఈ దేశానికి ప్రధానిగా విదేశానికి సేవలు అందించడం జరిగిందని ప్రధానమంత్రి కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం లాంటి ఎన్నో చట్టాలను తయారు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కు చెందుతుందని అన్నారు.ఇలాంటి గొప్ప నాయకుడికి భారత ప్రభుత్వం భారత దేశ అత్యున్నత గొప్ప పురస్కారమైన భారతరత్నతో ఆయనను గౌరవించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య,మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఈరల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాకోబు నాయక్,సంకినేని సుధాకర్,రమేష్, యువజన నాయకులు వినయ్,రాజు,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లపై ఉక్కుపాదం

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




**వరంగల్ ప్రతినిధి, 27డిసెంబర్,తరంగాలు**
: ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ,చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని,మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని, ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# అక్రమ కూల్చివేతలను సహించం





**-ప్రైవేటు వ్యక్తుల కోసం ప్రజాధనం దుర్వినియోగం చేస్తారా?**

**-ఆదేశాలెవరివి..?అనుమతులిచ్చిందెవరు..?**

**-మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి**

**-పర్మిషన్ ఉంటే ?కౌన్సిలర్లకు కూడా సమాచారముండదా..?**

**-అక్రమ కూల్చివేతలపై బీఆర్ఎస్,బీజేపీ నేతల ఆందోళన**

**వర్ధన్నపేట ప్రతినిధి ,27డిసెంబర్,తరంగాలు**

అధికారముందని అడ్డగోలుగా ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ కూల్చివేతలు చేస్తే సహించేదిలేదని వర్ధన్నపేట పట్టణకేంద్రంలో బీఆర్ఎస్,బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. రాత్రికిరాత్రే అక్రమంగా డివైడర్ లను కూల్చివేసిన ఘటనపై అఖిలపక్షం ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. డివైడర్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డివైడర్లను పెట్రోల్ పంప్ కోసం రాత్రికి రాత్రే కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు మండిపడ్డారు.కలెక్టర్ అనుమతులున్నాయంటూ బుకాయిస్తున్న మున్సిపల్ కమిషనర్ అనుమతి పత్రాలను ఎందుకు బయటపెట్టడంలేదంటూ ప్రశ్నించారు. కౌన్సిలర్లు అయిన మాకు కూడా ఎలాంటి సమాచారం లేదని.. కమిషనర్ ను వివరణ అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్తూ దాటవేస్తున్నారని రెండో వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి ఆరోపించారు.రేపటిలోగా స్పందించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, కౌన్సిలర్ తోటకూరి రాజమణి,కొండేటి అనిత సత్యం,బీజేపీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు కుమార్,ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య,వసంత్ నాయక్, అయిత ఎల్లయ్య,పిట్టల రాజు, ఎండీ రహీమ్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# మరణం దేశానికి తీరని లోటు





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి, 27డిసెంబర్, తరంగాలు**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సోనియా గాంధీ,మరియు అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందని,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,కాంగ్రెస్ సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల ,డివిజన్ స్థాయి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణను అడ్డుకోవడం సిగ్గుచేటు

**-తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్**




**రాయపర్తి, 27డిసెంబర్,తరంగాలు**

సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణను అడ్డుకోడం సిగ్గుచేటని,కొంతమంది అగ్ర వర్ణాలకు చెందిన నేతలు బానిసలుగా మారి దళిత,బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహా ఆవిష్కరణను అడ్డుకోవడం సరైంది కాదని,ఎంత మంది ఎన్ని కుట్రలు చేసినా విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆపలేరని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ తెలిపారు.రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరగవలసి ఉండగా విగ్రహ ఆవిష్కరణను కొంతమంది కేవలం వారి రాజకీయ దురుద్దేశ్యంతో అడ్డుకున్నందున దీనిపై తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ మైలారం సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు.గ్రామంలోని కొంతమంది అగ్ర వర్ణాలకు చెందిన బానిసలుగా మారి దళిత బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహా ఆవిష్కరణాన్ని అడ్డుకోవడం జరిగిందని,ఎంత మంది ఎన్ని కుట్రలు చేసినా విగ్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆపలేరని అన్నారు.అతి త్వరలోనే అన్ని కుల సంఘాలకు చెందిన నాయకులతో కలిసి పార్టీలకు అతీతంగా పాపన్న విగ్రహా ఆవిష్కరణ జరుగుతుందని యాదగిరి గౌడ్ తెలిపారు.ఈ కార్ర్యమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చింత రమేష్ గౌడ్, నలమాస సారయ్య గౌడ్,సుధగోని వెంకటేశ్వర్లు గౌడ్,తీగల లక్ష్మణ్ గౌడ్,జనగాం వెంకన్న గౌడ్, వరంగల్ జిల్లా తెలంగాణ గౌడ సంఘం నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,పల్లె రాజు గౌడ్,గడ్డమీది రమేష్ గౌడ్,మోడెం యాదగిరి గౌడ్,నాగపు%న%రి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో మాజీ ప్రధానికి ఘన నివాళులు



**సంగారెడ్డి,27డిసెంబర్,తరంగాలు**

జోగిపేట మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడం పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివరాజ్,17వ వార్డ్ కౌన్సిలర్ చిట్టిబాబు,జగన్మోహన్ రెడ్డి,హరికృష్ణ, కార్యకర్తలు చోటు ఖాన్,అలి,అబ్బాస్ అలీ,ఖాన్తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లను బలోపేతం చేసి సమస్యలను పరిష్కరిస్తాం




**సంగారెడ్డి, 27డిసెంబర్,తరంగాలు**

సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం యాన్యువల్ క్రైమ్ ప్రెస్ మీట్ 2024 కార్యక్రమం నిర్వహించారు.ఎస్పీ రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి క్రైమ్ రేట్ చాలా తగ్గిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఏడు పోలీస్ స్టేషన్లలో నారాయణఖేడ్, సదాశివపేట్,సంగారెడ్డి,అమీన్పూర్,పటాన్చెరువు, జహీరాబాద్ పోలీస్ స్టేషన్లలో ఇంకా ఎక్కువ మంది పోలీసుల సంఖ్యను పెంచుతామన్నారు.ఈ ఏడు పోలీస్ స్టేషన్లను బలోపేతం చేస్తామన్నారు. అదేవిదంగా షీ టీంలను ఇంకా పెంచి మహిళలకు రక్షణ కల్పిస్తామన్నారు.

# దేశ రాజకీయ చిత్రపటంలో మన్మోహన్ సింగ్ ది చెరగని ముద్ర



**నల్గొండ,27డిసెంబర్,తరంగాలు**

ప్రపంచం గర్వించే ఆర్థిక వేత్త,భారతదేశ సంస్కరణల రూపశిల్పి, దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించిన గొప్ప ఆర్థిక మేధావి,ప్రగతిశీల ఆర్థిక విధానాలు అమలు ఒకవైపు



అందించి,సామాజిక సంక్షేమ ఫలాలను మరోవైపు అందించి ఆహార భద్రతా చట్టం, సమాచార హక్కు చట్టం,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటివి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ రాజకీయ చిత్రపటంలో తనదైన ముద్ర వేసిన ప్రజానాయకుడు పద్మ విభూషణ్,భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల నల్గొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు కత్తుల కోటి,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి,అల్లి సుభాష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి,పాశం జనార్దన్ రెడ్డి,కొరివేని గూడెం అంజి బాబు పెరిక,చిట్టి పిల్లి రమేష్,చింతపల్లి గోపాల్ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భద్రత బలోపేతం.. రికార్డు ప్రయాణాలు.. గ్లోబల్ హబ్‌గా పౌర విమానయానం..!




కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, మెరుగైన వసతులు, అంతర్జాతీయ ఏవియేషన్ హబ్స్ అభివృద్ధితో దేశీయ పౌర విమానయాన రంగం 2024లో గణనీయ పురోగతి సాధించింది. పౌర విమానయాన రంగం అభివృద్ధికి కేంద్ర విధానాలు సహాయకారిగా నిలిచాయి. తద్వారా దేశవ్యాప్తంగా భారతీయులు తమకు నచ్చిన క్షేత్రాలకు విమానయానం చేసేందుకు డిమాండ్ పెరిగింది. దేశంలో తొలిసారి ఒక్కరోజే ఐదు లక్షల మంది విమాన ప్రయాణం చేసిన రికార్డు నమోదైంది. నవంబర్ 17న దేశవ్యాప్తంగా 5,05,412 మంది ప్రయాణికులు విమానాల్లో పర్యటించారు. 3100కి పైగా విమానాలు ఐదు లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడంతో భారత్.. గ్లోబల్ ఏవియేషన్ హబ్ గా అవతరిస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరలో మొత్తం 15 శాతం విమాన ప్రయాణికులు పెరిగారు. ఈ ఏడాది 37.6 కోట్ల మంది ప్రయాణికులు భారత విమానాశ్రయాల మీదుగా ప్రయాణించారు. తద్వారా ప్రపంచంలోకెల్లా మూడో అతిపెద్ద విమానయాన రంగంగా నిలిచింది. నవంబర్ నెలలో 999 బాంబు బెదిరింపు కాల్స్ లేదా మెసేజ్ లు వచ్చాయి. బాంబు బెదిరింపు కాల్స్, మెసేజీలపై జనవరి నుంచి నవంబర్ మధ్య 256 కేసులు నమోదైతే, అక్టోబర్ 14- నవంబర్ 14 మధ్య 163 కేసులు నమోదు కాగా, 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు

## ఈ స్కూటర్లకు డ్రైవింగ్ లైసెన్స్ అక్కర్లేదంతే..! ది బెస్ట్ స్కూటర్స్ ఇవే..!




ఒకినావా ఆర్30 స్కూటర్ లో 1.25 కేడబ్ల్యూహెచ్ లిథియం - అయాన్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. దీన్ని చార్జింగ్ చేయడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. ఒక్కసారి చార్జింగ్ చేస్తే సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ఈ స్కూటర్ రూ.61,998కి అందుబాటులో ఉంది.ఒకినావా లైట్ ఎలక్ట్రిక్ స్కూటర్ మన దేశంలో రూ.74,999కి అందుబాటులో ఉంది. దీనిలో1.25 కేడబ్ల్యూ రిమూవబుల్ లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. పూర్తిస్థాయిలో బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. సుమారు 60 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎక్కువ దూరం ప్రయాణం చేసేవారికి డెల్టిక్ డ్రిక్స్ స్కూటర్ చాలా బాగుంటుంది. దీన్ని ఒక్కసారి చార్జింగ్ చేస్తే 70 నుంచి 100 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో 1.58 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ స్కూటర్ రూ.58,490 నుంచి రూ.84,990 ధరకు మార్కెట్ లో అందుబాటులో ఉంది.హీరో ఎడ్డీ స్కూటర్ లో 30 ఏహెచ్ బ్యాటర్ ప్యాక్ ను ఏర్పాటు చేశారు. దీన్ని పూర్తిగా చార్జింగ్ చేయడానికి 4 నుంచి ఐదు గంటల సమయం పడుతుంది. దాదాపు 85 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 25 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. ఈ స్కూటర్ రూ.72 వేలకు అందుబాటులో ఉంది.అధిక రేంజ్ కోరుకునే వారికి కొమాకి ఎక్స్ జీటీ కేఎం స్కూటర్ చక్కగా సరిపోతుంది. ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 85 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ఈ స్కూటర్ రూ.56,890 నుంచి రూ.93,045 మధ్య అందుబాటులో ఉంది

## శీయ మార్కెట్లోకి హెూండా యూనికార్న్ 2025.. రూ.1.19 లక్షలకు లభ్యం..!

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్ డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ - ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్



బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్.ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్ డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ - ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్.

## జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్.. ఇండియా 164/5

# స్పోర్ట్స్

మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు.మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు



ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

## విరాట్ కోహ్లీకి క్షమాపణ చెప్పిన కెర్రీ ఒకీఫ్

విరాట్ కోహ్లీని 'అహంకారి' అని వ్యాఖ్యానించినందుకు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఒకీఫ్ క్షమాపణలు చెప్పాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో బాక్సింగ్ డే టెస్ట్ మొదటి రోజున ఆస్ట్రేలియా తరఫున మొదటి మ్యాచ్ ఆడుతున్న సామ్ కాన్ స్టాస్ ను కోహ్లీ ఢీకొట్టడంపై అభ్యంతరం తెలిపిన ఒకీఫ్ అనుచితమైన పదాలను ఉపయోగించాడు. ఆస్ట్రేలియా మాజీ లెగ్ స్పిన్నర్, "కోహ్లీ తన కెరీర్ మొత్తాన్ని అహంకారంతో నిర్మించుకున్నాడు" అని విమర్శించాడు. 75 ఏళ్ల అతను తన తప్పును గ్రహించి టెస్ట్ మ్యాచ్ 2వ రోజు క్షమాపణలు చెప్పాడు. "విరాట్ కోహ్లీ ప్రవర్తనను అహంకారం అని పిలిచినందుకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. నేను అలా అనకూడదు. అతను తనలాగే మరొక ఆటగాడు అహంకారం చూపడం చూసినప్పుడు అతను ఒకింత చిరాకు పడ్డాడు" అని ఒకీఫ్ పేర్కొన్నాడు. ఒకీఫ్ 1971 నుంచి 1977 మధ్య ఆస్ట్రేలియా తరఫున 24 టెస్టులు, రెండు




వన్డేలు ఆడాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో విరాట్ కోహ్లీ ఆసీస్ ఆటగాడు సామ్ కాన్ స్టాస్ ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఐసీసీ ప్రవర్తనా నియమావళి లెవల్ 1ను ఉల్లంఘించినందుకు కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు. అతను %×జజ% ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు గుర్తించారు. విరాట్ కోహ్లీ ప్రవర్తనపై ఆసీస్ మాజీ ఆటగాళ్లు మండిపడ్డారు. ఈ వివాదం పై కాన్ స్టాస్ స్పందించాడు. తాము ఇద్దరం కాస్త భావోద్వేగానికి గురయ్యామని చెప్పాడు. విరాట్ వస్తున్నట్లు తాను గమనించలేదని పేర్కొన్నాడు. గ్లవ్స్‌ను సరిచేసుకునే పనిలో ఉండగా ఇది జరిగిందని తెలిపాడు. కాగా మెల్ బోర్న్ టెస్ట్ లో ఇండియా పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 82 పరుగులు చేశాడు. అతను రన్ ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ 36 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 24, రోహిత్ శర్మ 3 పరుగులే చేశాడు. ప్రస్తుతం క్రీజ్ లో రిషబ్ పంత్, రవింద్ర జడేజా ఉన్నారు. భారత్ 310 పరుగుల వెనుకంజలో ఉంది.

## మన్మోహన్ సింగ్‌కు టీమ్‌ఇండియా ఘన నివాళి..

### నల్ల బ్యాండ్‌లతో బరిలోకి




భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నారు. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉన్న భారత క్రికెట్ జట్టు సైతం మన్మోహన్‌కు నివాళులర్పించింది.ఆయన గౌరవార్థం మెల్‌బోర్న్ టెస్ట్‌లో రెండో రోజు టీమ్ ఇండియా ఆటగాళ్లంతా చేతికి నల్లబ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. ఈ మేరకు ఆటగాళ్లు నల్ల బ్యాండ్‌లతో ఉన్న ఫొటోలను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ రెండో రోజు టీమ్ ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. ఓపెనర్ జైశ్వాల్ ఆఫ్ సెంచరీ చేశారు. ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.



# అదంటే నాకు ఇష్టం ఎవరైనా కనెక్ట్ అయితే కమిట్ అవుతాను

అందాల భామ శ్రుతి హాసన్ ప్రస్తుతం సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. ఆచి తూచి సినిమాలు ఎంచుకుంటూ హిట్స్ అందుకుంటుంది. అంతే కాదు పాన్ ఇండియా సినిమాల్లోనూ ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ ముద్దుగుమ్మ. ఈ మధ్య శ్రుతిహాసన్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్స్ గా నిలుస్తున్నాయి. సలార్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయిన శ్రుతి హాసన్. ఇప్పుడు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో సూపర్ స్టార్ రజినీకాంత్ కూలీ సినిమా ఒకటి. ఈ సినిమాతో పాటు సలార్ 2లోనూ నటిస్తుంది. అలాగే మరికొన్ని ప్రాజెక్ట్స్ కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. కాగా శ్రుతి ఇప్పటికే రెండు సార్లు ప్రేమలో పడిన విషయం తెల్సిందే. తన బాయ్ ఫ్రెండ్స్ ను సోషల్ మీడియాలో వేదిక పరిచయం కూడా చేసింది. కానీ ఆ రెండు లవ్ స్టోరీస్ సక్సెస్ కాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడు సింగిల్ గా ఉంటుంది. తన సినిమాలు చేసుకుంటూ గడిపేస్తుంది శ్రుతి. తాజాగా ఈ ముద్దుగుమ్మ పెళ్లి గురించి మాట్లాడింది. సోషల్ మీడియాలో అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది ఈ చిన్నది. 'నేను పెళ్లి చేసుకుంటానో లేదో నాకు తెలియదు.. రిలేషన్స్‌నుఇష్టపడతాను, ప్రేమను ప్రేమిస్తాను.. రిలేషన్‌షిప్‌లో ఉండటం చాలా ఇష్టం.. ఎవరైనా కనెక్ట్ అయితే కమిట్ అవుతాను' అని చెప్పుకొచ్చింది శ్రుతి ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



# వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.



# నార్త్ మీద జాన్వీ ఫోకస్ తగ్గించారా ??

తంగం కేరక్టర్‌తో సౌత్ జనాలకు హలో చెప్పేశారు అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. ఈ సినిమా 500 కోట్లు మార్కు దాటడంతో పాటు జాన్వీలోని గ్లామర్ ప్లస్ పెర్ఫార్మెన్స్ యాంగిల్స్ ని సౌత్ ఆడియన్స్ కి స్పెషల్‌గా పరిచయం చేసింది.దేవర తర్వాత నార్త్ అండ్ సౌత్ లో సైలెన్స్ మెయింటెయిన్ చేస్తున్నారు జాన్వీ. లేటెస్ట్ గా ఆమె నటిస్తున్న పరమసుందరి గ్లింప్స్ వచ్చేసింది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె యాక్ట్ చేసిన పరమసుందరి వచ్చే ఏడాది జులై 25న విడుదల కానుంది. ఇందులోనూ చీరకట్టుతో సందడి చేస్తున్నారు జాన్వీ.పరమసుందరి కాకుండా నార్త్ లో ఒకే ఒక సినిమా ఉంది ఈ బ్యూటీ చేతిలో. సన్నీ సంస్కారి కి తులసి కుమారి అనేది ఆ ప్రాజెక్ట్ పేరు. ఆ తర్వాత ఏం చేయబోతున్నారంటే ప్రస్తుతానికి నో డేటా అంటోంది వికీ... కానీ తెలుగులో ఇప్పటికే చరణ్‌తో జోడీ కట్టేస్తున్నారు జాన్వీ పాపా.బుచ్చిబాబు సానా సినిమా తర్వాత తెలుగులో మహేష్ – జక్కన్న మూవీకి జాన్వీ సై అన్నారనే వార్తలు ఎప్పటి నుంచో గుప్పుమంటున్నాయి. రాజమౌళి ఓపెన్ స్టేట్‌మెంట్ ఇస్తేగానీ దాని గురించి పక్కాగా క్లారిటీ వచ్చే అవకాశం లేదు.ఎటొచ్చీ దేవర పార్ట్ 2 లో మాత్రం ఆమె హల్‌చల్ చేయడం ఖాయం. అప్పటిదాకా చెర్రీ సినిమా కోసం వెయిట్ చేస్తాం అంటున్నారు ఫ్యాన్స్.



# మనం ఏదైనా చేయగలం -సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com